# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

07 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in




# సీఎం సాబ్ దేఖో జరా

- మాజీ ప్రజా ప్రతినిధి చెప్పు చేతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్
- రాంపల్లి నివాస ప్రాంతాల్లో భారీ స్థాయిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు
- టౌన్ ప్లానింగ్ అధికారులు సహకారంతో జరుగుతున్న అక్రమ నిర్మాణంలో ఎవరి వాటా ఎంత
- కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా బిజెపి నేతల సెటిల్మెంట్లు
- బిజెపి లీడర్లకే మా మద్దతు అంటున్న నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు








**నాగారం, ఏప్రిల్ 06, (నవభూమి న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న మున్సిపల్ శాఖలో అధికారులు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి పరిసరాలలో ఉన్న నివాస ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్ నిర్మాణం. అంతా నా ఇష్టం.. ఏకంగా మున్సిపల్ కమిషనర్, టిపిఓలను మేనేజ్ చేసుకుంటే సరిపోలే అన్న అహంతో వ్యవహరిస్తున్న స్థానిక నాయకులు.. నేను చెప్పిందే వేదం నన్ను ఎవడు అడుగుతాడు అంటూ ఏకంగా భారీ స్థాయిలో షెడ్ల నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసం..? గతంలో ఎన్నో విధాలుగా స్థానిక ప్రజలు వ్యతిరేకించిన డబ్బులకు దాసోహం గా మారిన ప్రభుత్వ అధికారులు. స్థానిక నాయకుల అనుగ్రహంతో అందిన కాడికి దండుకోవడమే పరమావధిగా వెనకేసుకుంటున్న నాయకులు, మున్సిపల్ అధికారులు.. ఈ అక్రమ షెడ్ నిర్మాణాలను తొలగించాలంటూ స్థానికులు ఫిర్యాదు చేయడంతో కూల్చివేసేయడానికి నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు నిదర్శనం, మీన వేషాలు లెక్కించటం విమర్శలకు తావుతీస్తుందనడంలో సందేహమే లేదు...?

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి అధికారుల వేటలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మున్సిపల్ అధికారులపై కూడా ఒక కన్నేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా నిర్మాణానికి ఒక రేటును నిర్ణయించే టౌన్ ప్లానింగ్ దోపిడి వర్ణానితంగా మారింది.. అక్రమ నిర్మాణాలను తొలగించాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు పంపినప్పటికీ నాగారం మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, చైర్మన్లతో పాటు మరో కొంత వ్యక్తుల మాటలు.. ఇవన్నీ కామనే సార్ ఏదో సాకు చెబుతూ స్పందించకుంటే సరిపోతుందిలే అనే విమర్శలు వెలుగులోకి వస్తున్నాయి. నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్,మాజీ బడా రాజకీయ నాయకులు, నాగారం మున్సిపల్ పరిధి మూడో వార్డులోని రాంపల్లి నివాస ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో అక్రమ నిర్మాణానికి బడా నాయకుని సహకారంతో అందిన కాడికి దండుకుంటూ స్థానిక అధికారులను కలుసునులలో వారికి కావలసినంతా ముట్టజెప్పిస్తూ...

అక్రమ నిర్మాణానికి ప్రోత్సహించేందుకు ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష రూపాయలు తీసుకున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా టౌన్ ప్లానింగ్‌లో చక్రం తిప్పేందుకు ఆమెకు సైతం మామూలు చెల్లించినట్లు సమాచారం.

ఈ క్రమంలోనే అధికారులు లోపాయికారీ పర్యవేక్షణ ప్రజాప్రతినిధుల సెటిల్మెంట్లు కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నప్పటికీ ఉన్నతాధికారుల వ్యవహారం ఏ విధంగా ఉందో మరేం చెప్పకనే చెప్పినట్లు.. ఇకనైనా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత శాఖలో ఏం జరుగుతుందనేది తెలుసుకొని అవినీతి అధికారులకు హెచ్చరిక జారీ చేయాలని కోరుచున్నారు.

## నీటి పంచాయతీ అధికారులతో

# ఉత్తమ్ కీలక భేటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 06:** తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం రోజూ రోజుకు తీవ్రతరమవుతోంది. అలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిట్యునల్‌లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు.

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది.

ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

## కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ

# కాంగ్రెస్‌కు మాస్ వార్నింగ్



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ మండిపడ్డారు. నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయని అన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతోపాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు.

# కన్నుల పండువగా శోభాయాత్ర

## భారీగా తరలివచ్చిన భక్తులు

**అఫ్జల్‌గంజ్-నవభూమి:** శ్రీరామ నవమి సందర్భంగా హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి కోఠి హనుమాన్ వ్యాయామ్‌శాల వరకు నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. తొలుత భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సీతారాంబాగ్ ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రను ప్రారంభించారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ధూల్‌పేట ఆకాశపురి హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ చాలీసా పఠనం చేసి శోభాయాత్రను ప్రారంభించారు.ధూల్‌పేట నుంచి ఆనంద్ సింగ్ ఏర్పాటు చేసిన సీతారాముల పల్లకి యాత్రను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించారు. ప్రధాని మోదీ నిజమైన భూములకు రక్షణ కల్పించడం కోసమే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకొచ్చారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పారు. దేశం మొత్తం మోదీ, యోగీ వైపు చూస్తోందన్నారు. రామ మందిర నిర్మాణం జరగదని ఒవైసీ భావించారని కానీ మోదీ ప్రభుత్వం రామమందిర నిర్మాణం చేసి చూపిందని రాజా సింగ్ చెప్పారు. శోభాయాత్ర శాంతియుతంగా సాగేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



# ప్రేమ ఒప్పుకోలేదని మనస్థాపంతో పురుగుల మందు తాగి మృతి చెందిన యువతి



**చేగుంట ఏప్రిల్ 7 నవభూమి-** తల్లిదండ్రులు ప్రేమను ఒప్పుకోలేదని మనస్థాపంతో పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని బోనాల గ్రామంలో చోటుచేసుకుంది. వరలక్ష్మి (18) గత రెండు సంవత్సరాల నుండి బోనాల గ్రామానికి చెందిన వ్యక్తితో ప్రేమలో ఉంది. ఇట్టి ప్రేమను వరుస కాదని వరలక్ష్మి తల్లిదండ్రులు, అక్క బావలు రెండు నెలల క్రితం మందలించారు. తన ప్రేమను ఒప్పుకుంటలేరని మనస్తాపం చెందిన వరలక్ష్మి.. ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది. ఇంటిపక్క వారు చూసి కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా వెంటనే వారు వచ్చి వరలక్ష్మిని నార్సింగ్ చారి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్య నిమిత్తము మేడ్చల్ లోని సంప్రదా హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదీవే వర్ధంతి




**రామకృష్ణాపూర్-నవభూమి-** సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి అధ్యక్షతన బిటి రణదీవే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ మాట్లాడుతూ ఐక్య పోరాటాలకు నేలవుగా ఉండాలని రణదీవే సీఐటీయూ యూనియన్ స్థాపించారని తెలిపారు. తను ఉన్నత స్థాయి చదువుకొని తన తండ్రి కోరిక మేరకు ఉద్యోగం చేయకుండా కార్మిక వర్గం నష్టపోతున్న తీరును గమనించి కార్మిక వర్గ యూనియన్ లో క్రియాశీలకంగా పని చేశారని తెలిపారు. ఒక పత్రికను సైతం స్థాపించి కార్మిక వర్గంను సమస్యల పట్ల ఆలోచింపచేయడంలో పత్రికను బహుళ ప్రచుర్యం పొందేలా చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర సంగ్రామములో పాల్గొని అనేకమార్లు జైలు నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,సిహెచ్ పి పిట్ సెక్రటరీ అయిందాల శ్రీనివాస్, కెకె5 సెక్రటరీ సంకె వెంకటేష్ , యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

# నిద్రిస్తున్న వ్యక్తిపై గొడ్డలితో దాడి



**పరిగి,ఏప్రిల్ 6 (నవభూమి)** డైరీ ఫారంలో నిద్రిస్తున్న వ్యక్తి తలపై గొడ్డలితో గాయపరచిన సంఘటన వికారాబాద్ జిల్లా,దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమ మండలం ఖమ్మం నాచారం గ్రామానికి చెందిన బోయ మొగులయ్య తండ్రి నర్సప్ప వయస్సు (58) తన పొలం దగ్గర పనులు ముగించుకొని డైరీ ఫారం లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి గొడలితో తలపై గాయపరచడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నాగేందర్ తెలిపారు

# శ్రీ సీతారాముల కళ్యాణ వైభోగమే

- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు
- కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు
- శ్రీ రాముని కళ్యాణం కి పోటెత్తిన భక్త జనం



**మెదక్ ప్రతినిధి నవభూమి :** మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీరామన వమి వేడుకలు ఆదివారం శ్రీ కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జరిగిన సీతారాముల కళ్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి తరించారు. శ్రీ రామ నవమిని పురస్కరించుకుని శ్రీ కోదండ రామాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,శివాని దంపతులు స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు కూడా హాజరై స్వామి వారికి వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకను తిలకించేందుకు మెదక్ పట్టణంలో వివిధ వార్డుల నుండి,పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో పోటెతింది. వేద పండితులు ఉదయం స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయం నుంచి కళ్యాణ వేదిక వద్దకు ఎదుర్కోలు తో తోడ్కొని వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీటలపై ప్రతిష్టింపజేశారు. కళ్యాణ కార్య క్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు విశ్వక్సేనారాధన నిర్వహించి కళ్యాణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగింపజేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. సుముహూర్తం ప్రారంభం కాగానే ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యులు అమ్మవారి, స్వామివారి తలలపై జీలకర్రబెల్లం అలంకరించారు. మంగళసూత్రాన్ని భక్తులకు దర్శింపజేసి రాములవారి చేతులకు తాకించి సీతాదేవి మెడలో అలంకరించారు. ఈ సందర్భం గా భక్తులు జయ జయధ్వానాలు పలికారు. చివరగా తలంబ్రాలను సీతారా ముల తలలపై ఉంచి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ముగింపజేశారు. అనంతరం భక్తులు స్వామి వారి దర్శించుకున్నారు. భజన గేయాలతో పల్లకి సేవ తో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు,దొంతి లక్ష్మి, ఆర్కే శ్రీనివాస్, కృష్ణ రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ బండ నరేందర్, సభ్యులు బాల్ రాజ్, పురుషోత్తం, బద్రినాథ్, నందిని శ్రీనివాస్, మల్లేశం, సకిలం శ్రీను, దేవేందర్ రెడ్డి, వేద పండితులు అభిలాష్ శర్మ, కృష్ణమూర్తి తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.







# ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం





**చేగుంట ఏప్రిల్ 7 నవభూమి-** చేగుంట చేగుంట మండల కేంద్రంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పేద పండితులు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అయిత చంద్రమౌళి అయిత పరంజ్యోతి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం తో పాటు ఓడిబియ్యం హోమము నిర్వహించి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, తుమ్మ లక్ష్మణ్,ముత్యాలు, నరేష్, పూర్ణచందర్, మహేష్, కట్ట సీను,వంజరి శీను, దివాకర్ సుధాకర్, మ్యాకల రవి, మేకల శ్రీను, రాజు, మహేష్ సురేష్ స్టాలిన్ నర్సింలు, వడ్ల నవీన్, వెంకటి, సోమ వె%శీ%కటి, సోమ సత్యనారాయణ, నర్సింలు, నల్ల పోచయ్య, నరసింహులు, రాములు, ప్రవీణ్, సంగునూరు శీను, కర్రె సిద్ది రాములు, చిటమైన సత్యనారాయణ,చల్లా లక్ష్మణ్, ముప్పిడి రవీందర్, నాగులు, సతీష్, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఘనంగా బిజెపి పార్టీ 45 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం

■ పార్టీ జెండా ఆవిష్కరించి, మండల అధ్యక్షులు ఆవుల నారాయణ



వీపనగండ్ల ఏప్రిల్ 7 నవభూమి- వీపనగండ్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆవుల నారాయణ మాట్లాడుతూ,,, 06-07-1980 ప్రారంభమై భారతీయ జనతా పార్టీ రెండు ఎంపీ సీట్లు నుండి ప్రస్తుతం మూడు పర్యాయాలు కేంద్రంలో వరుసగా అధికారం చేపట్టింది



అలాగే ప్రధానమంత్రి గా మూడుసార్లు నరేంద్ర మోడీ గెలుపు పొందారు అలాగే 370 ఆర్టికల్ ,అయోధ్య రామ మందిరం, త్రిబుల్ తలక్, అయోధ్య రామ మందిరం, ప్రస్తుతం వోక్స్ బోర్డ్ ఇలాంటి చట్టాలను శాంతియుతంగా పరిష్కరించి ఎన్నో సంస్కరణను తీసుకువచ్చి దేశ ప్రజల అభిమానం పొంది దేశంలో అతిపెద్ద పార్టీగా నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారం రావడం ఖాయామని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు బిజెపి కార్యకర్తలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాకేష్ యాదవ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేష్ యాదవ్, ఉపాధ్యక్షులు విష్ణు, మండల కార్యకర్తలు ఎల్లగౌడ్,రవి,రవి గౌడ్ గ్రామ ప్రజలు తదితరుల్లు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వివేక్,ఎంపీ వంశీ చిత్రపటాలకు పాలాభిషేకం



రామకృష్ణాపూర్-నవభూమి- పట్టణంలోని స్థానిక క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణము పూర్తి అయినందుకుగాను ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డ%శీ% వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లెరాజు,నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, బాల్క సుమన్ హయాంలో నిర్మాణ పనులు నత్తనడకగా నడిచి క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవరోధం అయ్యారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు మేమేదో చేసామని ప్రగల్భాలు పలుకుతుండటం సిగ్గుచేటని అన్నారు.గత ప్రభుత్వం,బాల్క సుమన్ తో మున్సిపాలిటీకి ఒరిగిందేమీ లేదని, కనుచూపుమేరలో ఉండే క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి ని పూర్తిచేయడంలో విఫలమయ్యారని దుయ్య బట్టారు. ఎమ్మెల్యే వివేక్ అసెంబ్లీ ఎన్నికల్లో క్యాతనపల్లి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా నెల, నెల వర్క్ ప్రోగ్రెస్ పర్యవేక్షిస్తూ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావటంలో విశేష కృషి మరువలేనిదని కొనియాడారు.బాల్క సుమన్ గత పది సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణం జరగకూడదని దురుద్దేశంతో కాలయాపన చేస్తూ క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డు తగిలి, క్యాతనపల్లి ప్రజల ఆక్రోశాన్ని చవిచూసి ఎన్నికల్లో ఓటమిపాలైయ్యారని ఆరోపించారు.బిఆర్ఎస్ వర్గాలు వాళ్ల నాయకులు క్యాతనపల్లికి చేసిందేమీ లేదని,తెలిసి కూడా అబద్ధపు ప్రచారాలను చేస్తూ పబ్బం గడుపుతున్నారని, ఇకనైనా వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో క్యాతనపల్లి అభివృద్ధి లో పాలుపంచుకోవాలని బిఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు ప్రజలు పాల్గొన్నారు

# సీఎం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతల అరెస్టు అక్రమం

■ ప్రజాస్వామ్యతవాదులు ఖండించాలి

■ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకనేపల్లి

సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 6 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో సీతారామ కళ్యాణానికి వస్తున్న సందర్భంగా శని, ఆదివారాల్లో ఖమ్మం జిల్లాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ ప్రజా సంఘాల కార్యకర్తలను, నాయకులను అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాజ్యాంగబద్ధంగా రాజకీయ కార్యకలాపాల నిర్వహిస్తున్న సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులను, కార్యకర్తలను ముఖ్యమంత్రి భద్రాచలం రావడానికి పోలీసుల అక్రమ అరెస్టుకు సంబంధం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రజాస్వామ్యక పద్ధతిలో బడుగు బలహీన వర్గాల తరపున వారి సమస్యలపై పోరాటాల నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీని అరెస్టులతో భయపెట్టలేరన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి పర్యటనకు మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి, అరెస్టులు చేయించటం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పరిష్కరించాలన్నారు. ఏడో గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పరిరక్షణ కాపాడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి పై ఉందన్నారు. అవాస్తవ మోసపూరిత



వాగ్దానాలతో ప్రపంచ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలు ప్రశ్నించటాన్ని భరించలేకపోతున్నారన్నారు. గత పాలకులకు, ప్రస్తుత పాలకులు ప్రజా ఉద్యమాలను అణిచివేయటంలో ఏమాత్రం తేడా లేదన్నారు. ప్రజల్లో భ్రమలు కల్పించి మోసగించడంలో ఇద్దరూ ఒకటే అన్నారు పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు ప్రజా సమస్యల మీద నిరంతర ఉద్యమాలు చేస్తూనే ఉంటారన్నారు. అక్రమ అరెస్టులకు ప్రజలు భయపడరు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేకంగా అరెస్టు చేయడం అంటే, ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే నన్నారు. ప్రజా ఉద్యమాలను చూసి సహించలేని స్థితికి కాంగ్రెస్ పాలకులు వచ్చారన్నారు. జిల్లావ్యాప్తంగా ఖమ్మం నగరంలో ఆవుల అశోక్, కే శ్రీనివాస్, ఎన్ ఆజాద్, మణుగూరులో టీ యు సి ఐ నాయకుడు ఆర్ మధుసూదన్ రెడ్డి, తదితరులను అరెస్ట్ చేశారన్నారు.ఇది సరైన చర్య కాదన్నారు. ప్రజా సంఘాలను పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడం మానుకోవాలని గోకనేపల్లి డిమాండ్ చేశారు. పోలీసులకు విచ్చలవిడి అధికారాలు ఇచ్చి ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి పూనుకోవటం సరైన పద్ధతి కాదని విమర్శించారు.

## చేగుంట మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



చేగుంట ఏప్రిల్ 7 నవభూమి- చేగుంట మండల అధ్యక్షులు చింతల భూపాల్ ఆధ్వర్యంలో పార్టీ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగిందిది ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఏర్పడినట్నుండి నేటి వరకు రెండు ఎంపీ స్థానాల నుండి దేశాన్ని ఏలే స్థాయికి వచ్చినామని ఎవరిని తక్కువ అంచనా వేయడం సరికాదని తెలిపారు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలోనే ముందుకు వెళుతుందని భారతదేశాన్ని గుర్తించి స్థాయికి తీసుకువచ్చిన ప్రపంచంలో గొప్ప నాయకుడుగా నరేంద్ర మోడీ ఎదిగిన అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు భూపాల్ గోవింద్ సాయిబాబా సాయిరాజ్ కుమ్మరి నర్సింలు గణేష్ లావణ్య రఘువీర్రావ్ నాయకులు పాల్గొన్నారు

## గ్రామాల్లో మొదలైన మంచి నీటి కష్టాలు



పరిగి, ఏప్రిల్ 6 (నవభూమి) గ్రామాల్లో మంచినీటి కష్టాలు మొదలయ్యాయి. వికారాబాద్ జిల్లా,దోమ మండలం ఊటుపల్లి తండాలో మంచి నీటి కోసం పొలాల దగ్గరికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తాండవాసులు వాపోతున్నారు.త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఒక్క సింగిల్ ఫేస్ మోటార్ లో కూడా నీరు సరిగ్గా రాకపోవడంతో పంట పొలాల్లోకి వెళ్లి నీళ్ళు తెచ్చుకుంటున్నామని,ఇట్టి విషయాన్ని అధికారులకు పలుమార్లు ,ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండాపోయిందని,సమస్య పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రజక సంఘం యువజన కార్యవర్గం ఎన్నిక

### మెదక్ పట్టణ రజక సంఘం యువజన అధ్యక్షులుగా బక్కకారి శివ

మెదక్ నవభూమిప్రతినిధి – రజక సంఘం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని రజక సంఘం మెదక్ యువజన అధ్యక్షులు బక్కకారి శివ వెల్లడించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీ మదేలేశ్వర ఆలయంలో జిల్లా యువజన కమిటీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బక్కారి శివ, ఉపాధ్యక్షులుగా చౌదరి నవీన్, చౌదరి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా బి.శివ, కార్యదర్శులుగా భాను, గాంగేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా లైన్ శివకుమార్, సలహాదారులుగా , సిహెచ్ శివ, సిహెచ్ నాగరాజు, సిహెచ్ శ్రీశైలం, డి.మహేష్, ఎం. శ్రీనివాస్, అమ్మరాజేష్, సిహెచ్ శ్రావణ్ కార్యదర్శిగా అల్సాగారి భానుప్రసాద్ లను ఎన్నుకున్నారు



## సన్న బియ్యం పథకం పేదలకు వరం, మాజీ సర్పంచ్ అనంతయ్య



**పరిగి,ఏప్రిల్ 6 (నవభూమి )** సన్న బియ్యం పేదలకు వరం లాంటిదని మాజీ సర్పంచ్ అనంతయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణి కార్య క్రమాన్ని బాసుపల్లి గ్రామంలో రేషన్ డీలర్ మరియు గ్రామస్తుల సమక్షంలో మాజి సర్పంచ్ టీ. అనంతయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ అనంతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేసేది ఆ బియ్యాన్ని పేద ప్రజలు తినకుండా అమ్ముకునేవారు అది గుర్తించిన మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలోని ప్రతిఫలాలు పేదలకు అందాలని ఈ సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది అని అన్నారు.ఈ పథకంతో పేదలకు ఎంతో మంచి జరుగుతుందని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జి.కృష్ణ, ఎం కృష్ణయ్య,టి వెంకటయ్య, అశోక్,యాదగిరి,మొగులయ్య, రాములు, టి. రాజు, గ్రామంలోని మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం అన్నదాన కార్యక్రమానికి బియ్యం అందజేత



**చేగుంట ఏప్రిల్ 7 నవభూమి-** శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ అన్నదానానికి 1క్వింటాల్ బియ్యం అందచేసిన సంద్రుగు శ్రీకాంత్ బిలి చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో లిలిగుట్ట రామస్వామి కళ్యాణ మహోత్సవ అన్నదానానికి చెరకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సంద్రుగు శ్రీకాంత్ లిలి 1క్వింటాల్ బియ్యం అందజేశారు . ఈ కార్యక్రమంలో బండ్ల రవి,తోయేటి శ్రీనివాస్,మల్లుపల్లి బాపు రెడ్డి, శ్రీధర్,మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 6:** ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ లో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావులు బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిక అండగా ఉండాలన్నారు. అనంతరం పార్టీ కోసం సిద్ధాంతం కోసం ఫలితం ఆశించకుండా అనేక సంవత్సరాలుగా కష్టపడుతున్న బిజెపి సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, దుద్దుకూరు వెంకటేశ్వర్ రావు, అర్కార శ్రీరామారావు, ఒక్క లంక సుబ్రహ్మణ్యం, డోకుపర్తి రవీందర్, మందటపు సుబ్బారావు లను ఘనంగా సన్మానించారు. అనేకమంది త్యాగాలు చేసి సిద్ధాంతం కోసం పనిచేసి అమరులైనారు వారి త్యాగాల ఫలితమే ఈరోజు అధికారంలోకి వచ్చి పేద ప్రజలకి మంచి చేయడం జరుగుతుంది అమరులైన వారందరినీ ఈరోజు స్మరించుకోవటం మన బాధ్యత అని అన్నారు

## కోదండరాముని ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### కోదండ రామాలయం లో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్ దంపతులు



**మెదక్ నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమిని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వామివారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే కోదండ రాముడిని అన్నారు.కోదండ రాముని ఆశీస్సులతో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కోదండ రాముని కోరుకున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆయన వెంట ఆలయ అర్చకులు భాష్యం మధుసూదనాచారి, అలయ కమిటి అధ్యక్షులు బండ నరేందర్, కమిటీ భాద్యులు గోపాల కృష్ణ, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, బద్రీనాథ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పరిగి,ఏప్రిల్ 6 (నవభూమి)** వికారాబాద్ జిల్లా, దోమ మండలం బాస్ పల్లి గ్రామంలోని కుర్వ మహిపాల్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకోవడం జరిగింది. ఇట్టి విషయం ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సీఎంఆర్ఎఫ్ పండ్ క్రింద 60000 రూపాయల చెక్కును మంజూరు చేయించి బాధితునికి గ్రామస్తుల సమక్షంలో మాజీ సర్పంచ్ అనంతయ్య ఇవ్వడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించే ప్రతి ఫలాలు అందాలని ఆయన చెప్పడం జరిగింది. ఇలాంటి పథకం వల్ల పేద ప్రజలకు వైద్యం సులభంగా అందుతుందని ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జి.కృష్ణ, ఎం కృష్ణయ్య, టి వెంకటయ్య, అశోక్,యాదగిరి,మొగులయ్య, రాములు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, భక్తులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణీ

**భద్రాచలం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా భద్రాచల పట్టణంలోని బస్టాండ్ పక్కన దుర్గా గుడి ఆవరణంలో శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పానకం పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు మజ్జిగ పులిహోర పానకం పంపిణీ చేయడం సభ్యులకు ఆనందంగా ఉందని కొంతైనా భక్తులకు సెద తీర్చేందుకు అవకాశం కల్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరసింహచారి, మధు, హరిబాబు, అప్పరి రాము పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



**చేగుంట ఏప్రిల్ 6 నవభూమి-** బాబు జగ్జీవన్ రావు గారి 118వ జయంతి సందర్భంగా స్థానిక చేగుంట పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్లి. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు %ఎ%. శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ మోహన్ నాయక్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, యాదగిరి పాల్గొన్నారు

## ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**చేగుంట ఏప్రిల్ 6 నవభూమి-** ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేగుంట లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ 1946లో, అతను జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి అని,అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటు జరిగింది అని,, భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను దేశానికి గొప్ప సహకారం అందించాడని, 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రయత్నించాడని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ టీ యు మండల అధ్యక్షులు మనోహర్ రావు,తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు వరాల నర్సింలు, పాండు, సురేందర్, దేశ పతి కృష్ణ మూర్తి, సిద్దిరాములు, సత్యనారాయణ, రమేష్, ప్రవీణ్, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో పగడాల ప్రవీణ్ సంతాప కూడిక

**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని స్ట్రీట్ ఫిట్ బస్తీ యూత్ ఆద్వర్యంలో ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా జ్ఞాపకార్థ కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ గాదం ఎలీషా బాబు, పాస్టర్ గోరెముచ్చు ప్రసాద్, పాస్టర్ మర్సకట్ల బాబురావు, స్థానిక పెద్దలు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిషప్ జి ఎలిషా బాబు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం తెలియజేశారు. గొప్ప ఐటీ పారిశ్రామిక వేత అయి ఉండి కూడా దేవుని కొరకు సమస్త వ్యాపారాలను పక్కన పెట్టి దేవుని పనిలో ఘనంగా వాడబడినారని తెలిపారు